# కరెంట్ అఫైర్స్ టెస్టు -05

**(1.)** ITBP తన 60వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఎప్పుడు జరుపుకుంది?

(A.) అక్టోబర్ 24 (B.) అక్టోబర్ 23 (C.) అక్టోబర్ 21 (D.) అక్టోబర్ 22

**(2.)** గుర్తు తెలియని దుండగుల చేతిలో హత్యగావించబడిన జొవెనల్ మోయిస్ ఏ దేశానికి అధ్యక్షుడు?

(A.) హైతీ (B.) పోర్ట్ లూయిస్ (C.) ఘనా (D.) కిరీబతి

**(3.)** యునెస్కో ప్రపంచ వారసత్వ హోదా పొందిన చంపానెర్, రాణీ కీ వావ్, ధోలావీరా ప్రాంతాలు ఏ రాష్ట్రంలోనివి?

(A.) గుజరాత్ (B.) రాజస్థాన్. (C.) మధ్యప్రదేశ్ (D.) మహారాష్ట్ర

**(4.)** కింది అంశాల్లో సరైనవి ఏవి?

ఎ) దాశరథి కృష్ణమాచార్య సాహితీ పురస్కారం - 2021ని తెలంగాణ ప్రభుత్వం తెలుగు వర్సిటీ మాజీ వీసీ, సాహితీవేత్త డాక్టర్ ఎల్లూరి శివారెడ్డికి ప్రదానం చేసింది.

బి) మహాకవి దాశరథి సేవలకు గుర్తుగా తెలంగాణ ప్రభుత్వం సాహిత్య రంగంలో విశేషంగా కృషి చేసిన వారికి ఏటా ఆయన జయంతి రోజు (జులై 22)న ఈ అవార్డును ప్రదానం చేస్తోంది.

సి) ఈ అవార్డు కింద సైటేషతో పాటు రూ. 1,01,116 నగదు అందిస్తారు.

డి) దాశరథి కృష్ణమాచార్య 100వ జయంతిని 2021లో నిర్వహించారు.

(A.) ఎ (B.) ఎ, బి (C.) ఎ, బి, సి (D.) పైవన్నీ

**(5.)** ఒకదానికొకటి ప్రతిబింబించే అణువులను నిర్మించడంలో చేసిన కృషికి 2021 రసాయన శాస్త్రంలో నోబెల్ బహుమతిని పొందినది?

(A.) బెంజమిన్ లిస్ట్ (B.) డేవిడ్ మెక్‌మిలన్

(C.) కెల్స్రె హెన్రీ (D.) ఎ & బి

**(6.)** లంచ వ్యతిరేక ప్రమాణాల రూపకల్పన సంస్థ అయిన ట్రేస్ ప్రపంచంలోని 194 దేశాల్లో పరిస్థితులను అధ్యయనం చేసి "ట్రేస్ లైబ్రరీ రిస్క్ మ్యాట్రిక్స్" పేరుతో విడుదల చేసిన నివేదికలో భారత్ స్థానం ఎంత?

(A.) 80 (B.) 77 (C.) 82 (D.) 78

**(7.)** విశాఖపట్నంలోని రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (ఆర్ఐఎన్ఎల్) ఛైర్మన్ అండ్ మేనే జింగ్ డైరెక్టర్‌గా ఎవరు నియమితులయ్యారు?

(A.) శోభన్ సింగ్ (B.) అతుల్ భట్ (C.) రాజ్ అగర్వాల్ (D.) శ్యామ్ కరణ్

**(8.)** 'ఎ రూడ్ లైఫ్: ది మెమోయిర్' అనే పుస్తకాన్ని ఎవరు వ్రాశారు?

(A.) సుహెల్ సేథ్ (B.) రాజ్ దీప్ సర్దేశాయ్

(C.) వీర్ సంఘ్వి (D.) శేఖర్ గుప్తా

**(9.)** ఏ యూటీ ఆగస్టు 16, 2021న డి జ్యూర్ బదిలీ రోజును జరుపుకుంది?

(A.) చండీగఢ్ (B.) పుదుచ్చేరి (C.) లడఖ్ (D.) జమ్మూ కాశ్మీర్

**(10.)** భారత నౌకాదళం (ఐఎన్ఎస్) తల్వార్ పాల్గొన్న వ్యాయామం కట్‌లాస్ ఎక్స్‌ప్రెస్ 2021 ఎక్కడ ప్రారంభమైంది?

(A.) ఆఫ్రికా తూర్పు తీరం (B.) హిందూ మహాసముద్రం

(C.) దక్షిణ చైనా సముద్రం (D.) గల్ఫ్ ఆఫ్ అడెన్

**(11.)** స్పోర్ట్స్ మేనేజ్‌మెంట్ సంస్థ IOS స్పోర్ట్స్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో 3 సంవత్సరాల ప్రత్యేక భాగస్వామ్యంపై సంతకం చేసిన భారతీయ సంస్థ?

(A.) స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (B.) బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా

(C.) ఒలింపిక్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (D.) అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా

**(12.)** ఈ క్రింది వాటిని జతపరచండి.

| లిస్ట్-1 | లిస్ట్-2 |
|---|---|
| 1. అక్టోబర్ 14 | ఎ) అంతర్జాతీయ గ్రామీణ మహిళా దినోత్సవం |
| 2.అక్టోబర్ 30 | బి) భారత వైమానిక దినోత్సవం |
| 3.అక్టోబర్ 15 | సి) పేదరిక నిర్మూలన దినోత్సవం |
| 4.అక్టోబర్ 08 | డి) ప్రపంచ పొదుపు దినోత్సవం |
| 5. అక్టోబర్ 17 | ఇ) వరల్డ్ ఎగ్ డే |

సరియైన జవాబును గుర్తించండి ?

(A.) 1-ఇ, 2-డి, 3-ఎ, 4-సి, 5-బి
(B.) 1-ఇ, 2-బి, 3-ఎ, 4-డి, 5-సి
(C.) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి, 5-ఇ
(D.) 1-ఇ, 2-డి, 3-ఎ, 4-బి, 5-సి

**(13.)** దేశంలో భద్రతా ముప్పు పెరుగుతున్న ఆందోళనలను పరిష్కరించే లక్ష్యంతో ఏ రాష్ట్రం/యుటి పోలీసులు మొట్టమొదటిసారిగా డ్రోన్ ఫోరెన్సిక్ ల్యాబ్, పరిశోధన కేంద్రాన్ని ప్రారంభించారు?

(A.) ఆంధ్రప్రదేశ్
(B.) తమిళనాడు
(C.) కేరళ
(D.) రాజస్థాన్

**(14.)** ఆధార్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి గరిష్ఠంగా ఎంత మొత్తం వరకు జరిమానా విధించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది?

(A.) రూ. 10 లక్షలు
(B.) రూ. 25 లక్షలు
(C.) రూ. 50 లక్షలు
(D.) రూ.కోటి

**(15.)** కింది అంశాల్లో సరైనవి ఏవి?

ఎ) ఆత్మ నిర్భర్ భారత్ రోజ్ గార్ యోజన (ఏబీఆర్) ద్వారా లబ్ది పొందడానికి పేర్ల నమోదుకు 2021, జూన్ 30తో గడువు ముగిసింది. కేంద్ర కేబినెట్ ఈ గడువును 2022, మార్చి 31 వరకు పొడిగించింది.

బి) భారత్ నెట్ ద్వారా ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్య విధానం (పీపీపీ)లో 16 రాష్ట్రాల్లోని 3.61 లక్షల గ్రామాలకు ఆప్టికల్ ఫైబర్ నెట్ వర్క్ (ఓఎఫ్ సీ) బ్రాడ్ బ్యాండ్ కల్పించాలని కేంద్ర కేబినెట్ నిర్ణయించింది. ఇందుకోసం రూ. 29,432 కోట్లు ఖర్చు చేయనున్నారు.

సి) విద్యుత్ సరఫరా వ్యవస్థ బలోపేతానికి సంస్కరణల ఆధారంగా, ఫలితాల ప్రాతిప దికన డిస్కమ్ కు ఆర్థిక చేయూతను అందించేందుకు రూ.3.03 లక్షల కోట్ల విలువైన పథకానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది.

డి) కొవిడ్ తో దెబ్బతిన్న ఆర్థిక వ్యవస్థకు తోడ్పడే ప్యాకేజీలో భాగంగా చిన్న, మధ్య తరహా వ్యాపారాలకు రూ. 1.5 లక్షల కోట్ల అదనపు రుణాలు ఇచ్చేలా ఎమర్జెన్సీ క్రెడిట్ లైన్ గ్యా రెంటీ స్కీమ్ ను కేంద్ర కేబినెట్ ఆమోదించింది.

(A.) ఎ, బి (B.) ఎ, సి (C.) ఎ, బి, సి (D.) పైవన్నీ

**(16.)** సెంట్రల్ విస్టా ప్రాజెక్టను పర్యవేక్షించే ప్యానెల్ ఛైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు?

(A.) సందీప్ సింగ్వి (B.) రతన్ పి వతల్

(C.) పవన్ దాస్ జోషి (D.) రమేష్ తివారీ

**(17.)** ప్రభుత్వం ప్రారంభించిన PMGDISHA డ్రైవ్ లక్ష్యం?

(A.) 100% ఉపాధి (B.) 100% విద్య

(C.) 100% పంపు నీరు (D.) 100% డిజిటల్ అక్షరాస్యత

**(18.)** ప్రపంచ టెస్ట్ చాంపియన్ షిప్ గురించి సరికాని అంశం ఏది?

(A.) ఐసీసీ తొలిసారి నిర్వహించిన టెస్ట్ ఛాంపియన్ షిప్ లో ఇండియాపై న్యూజిలాండ్ విజేతగా నిలిచింది.

(B.) ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా జేమీసన్, డబ్ల్యూటీసీలో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా (14 మ్యాచ్ ల్లో 71 వికెట్లు) రవిచంద్రన్ అశ్విన్ నిలిచారు.

(C.) ఈ ఛాంపియన్ షిప్లో అత్యధిక పరుగుల వీరుడిగా లబుసేన్ (1675), ఇండియా తరుపున రహానె (1159) నిలిచారు.

(D.) 2023లో జరగనున్న టెస్ట్ ఛాంపియన్ ముంబయిలోని వాంఖడే స్టేడియం ఆతిధ్యం ఇవ్వనుంది

**(19.)** టోక్యో ఒలింపిక్స్-2020 గేమ్స్ గురించి క్రింది వానిలో సరైనవి ఏవి?

ఎ) కరోణా కారణంగా సంవత్సరం వాయిదా పడిన ఈ క్రీడలను 2021లో నిర్వహించిన కూడ, మార్కెటింగ్, ఇతర కారణాల వల్ల టోక్యో ఒలింపిక్స్-2020 గానే పరిగణిస్తున్నా రు.

బి) టోక్యో ఒలింపిక్స్-2020 థీమ్ - "యునైటెడ్ బై ఎమోషన్”.

సి) 2020 టోక్యో ఒలింపిక్స్ లో 33 క్రీడాంశాల్లో, 205 దేశాల నుండి 11,500 మంది ఆటగాళ్లు పాల్గొన్నా రు.

డి) టోక్యో ఒలింపిక్స్-2020లో నూతనంగా చోటు దక్కించుకున్న క్రీడలు క్లైంబింగ్, సర్ఫింగ్, కరాటే, స్కేట్ బోర్డింగ్.

(A.) ఎ మరియు బి మాత్రమే (B.) సి మరియు డి మాత్రమే

(C.) ఎ, సి మరియు డి మాత్రమే (D.) పైవన్నీ

**(20.)** ఫార్మాస్యూటికల్ రంగానికి సంబంధించి తొలి 'ప్రపంచ ఆవిష్కరణల శిఖరాగ్ర సదస్సు'ను 2021, నవంబరు 18న ఎక్కడ నిర్వహించారు?

(A.) ఢిల్లీ (B.) లఖ్ నవూ (C.) వారణాసి (D.) అహ్మదాబాద్

**(21.)** న్యూఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ ప్రధాన సలహాదారుగా ఎవరు నియమితులయ్యారు?

(A.) ఆదిత్యనాథ్ దాస్ (B.) గిరిజా శంకర్

(C.) ఉమా కుమార్ శర్మ (D.) మహేంద్ర సింగ్ రావత్

**(22.)** ప్రముఖ కేర్ రేటింగ్ సంస్థ నవంబర్ 25న విడుదల చేసిన నివేదిక ప్రకారం 2021-22 ఆర్థిక సంవత్సరం మొదటి అర్ధ భాగంలో మూలధన వ్యయంలో ప్రథమ స్థానంలో ఉన్న రాష్ట్రాలు కింది వానిలో ఏవి?

(A.) తెలంగాణ, కేరళ (B.) మహారాష్ట్ర, గుజరాత్
(C.) కర్ణాటక, గోవా (D.) పశ్చిమ బెంగాల్, అస్సాం

**(23.)** జమ్ముూ అండ్ కశ్మీర్ బ్యాంక్ కొత్త ఎండీగా ఎవరు నియమితులయ్యారు?

(A.) సురేష్ కత్వాలియా (B.) బలదేవ్ ప్రకాష్
(C.) మహేష్ శర్మ (D.) త్రిలోక్‌నాథ్ సింగ్

**(24.)** యూఎస్ఏలో ప్రతిష్టాత్మక నేషనల్ సైన్స్ ఫౌండేషన్ ఇన్నోవేషన్-కార్ప్స్ (NSF I-Corps) టీమ్స్ అవార్డు గెలుచుకున్న భారత జట్టు ఏది?

(A.) మైరా (B.) రశాంత్ ఇన్నోవేషన్
(C.) థ్రోటల్ మోటార్స్ (D.) సాఫ్ట్ వర్తి

**(25.)** ప్రపంచ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో రజత పతకం సాధించిన తొలి భారతీయ మహిళ ?

(A.) తరుణా గుప్తా (B.) అర్చన సైనీ (C.) తనూజా సింగ్ (D.) అన్షు మాలిక్

**(26.)** జోనాస్ గహర్ స్టోర్ ఏ దేశానికి కొత్త ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు?

(A.) నార్వే (B.) సీషెల్స్ (C.) జోర్డాన్ (D.) ఫ్రాన్స్

**(27.)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థతో కలిసి పనిచేసేందుకు ఐక్యరాజ్యసమితికి అనుబంధ సంస్థ అయిన ఏ సంస్థ ముందుకొచ్చింది?

(A.) యుఎన్‌హెచ్ సీఆర్ (B.) యునెస్కో
(C.) యునిసెఫ్ (D.) యుఎస్ఎఫ్ పీఏ

**(28.)** ఓబీసీల జాబితా రూపకల్పనలో రాష్ట్రాలకు ఇదివరకు ఉన్న అధికారాలను పునరుద్ధరించడానికి వీలు కల్పించే ఏ రాజ్యాంగ సవరణ బిల్లును లోకసభ 385-0 ఓట్ల తేడాతో ఏకగ్రీవంగా ఆమోదించింది?

(A.) 123వ రాజ్యాంగ సవరణ (B.) 125వ రాజ్యాంగ సవరణ

(C.) 127వ రాజ్యాంగ సవరణ (D.) 129వ రాజ్యాంగ సవరణ

**(29.)** టోక్యో పారాలింపిక్స్ ప్రారంభోత్సవ వేడుకలో భారత క్రీడాకారుల బృందానికి ఫ్లాగ్ బేరర్ గా వ్యవహరించినవారు?

(A.) వినోద్ కుమార్ (డిస్కస్ త్రో) (B.) టెక్ చంద్ (జావెలిన్ త్రో)

(C.) స్వరూప్ మహావీర్ (షూటింగ్) (D.) మరియప్పన్ తంగవేలు (హైజంప్)

**(30.)** ప్రపంచంలో అతిపెద్ద ఉద్గారాల-వాణిజ్య కార్యక్రమాన్ని ప్రారంభించిన దేశం ఏది?

(A.) యుఎఇ (B.) యుకె (C.) చైనా (D.) USA

**(31.)** కింది అంశాల్లో సరైనవి ఏవి?

ఎ) ఐక్యరాజ్యసమితి వాతావరణ మార్పులపై అంతర ప్రభుత్వాల కమిటీ (ఐపీసీసీఇంటర్ గవర్నమెంట్ ప్యానెల్ ఆన్ క్లైమేట్ ఛేంజ్)ని నియమించింది. ఇది భూగోళం ఊహించిన దాని కంటే వేగంగా వేడెక్కుతోందని, భవిష్యత్తులో ఇది మానవాళికి పెనుముప్పుగా పరిణమిస్తుందని తన నివేదికలో వెల్లడించింది.

బి) 2050 నాటికి ఉష్ణోగ్రతలు 1.5 డిగ్రీల సెల్సియస్ మేర పెరుగుతాయని ఐపీసీసీ గత నివేదికలో విశ్లేషించింది. అయితే 2030 నాటికే ఆ పరిస్థితి ఎదురవుతుందని ప్రస్తుత నివేదికలో పేర్కొంది.

సి) ఇప్పటికే ఉష్ణోగ్రతల్లో 1.1 డిగ్రీల సెల్సియస్ మేర పెరుగుదల నమోదైందని తెలిపింది.

డి) అధిక ఉష్ణోగ్రతల వల్ల మంచుకొండలు కరిగి సముద్ర మట్టాలు పెరుగుతాయని, అసాధారణ వర్షాలు, వరదలు, తుపా నులు, కార్చిచ్చులు లాంటి ప్రకృతి వైపరీ త్యాలు తరచూ సంభవిస్తాయని కమిటీ
తన నివేదికలో వెల్లడించింది.

(A.) ఎ, బి (B.) ఎ, సి (C.) బి, సి, డి (D.) పైవన్నీ

**(32.)** స్విమ్మింగ్ లో ఒలింపిక్ కు అర్హత సాధించిన ముగ్గురు తొలి భారత స్విమ్మర్లుగా (పురుషుల, మహిళల) రికార్డులకెక్కారు అయితే అందులో లేనివారు ఎవరు ?

(A.) సాజన్ ప్రకాశ్ (B.) సందీప్ సెజ్ పాల్

(C.) మానా పటేల్ (D.) శ్రీహరి నటరాజ్

**(33.)** భారత విదేశాంగ శాఖా మంత్రి ఎస్. జైశంకర్ 2021, అక్టోబరు 17 నుంచి అయిదు రోజుల పాటు ఏ దేశంలో పర్యటించారు?

(A.) అర్జెంటీనా (B.) ఇండోనేసియా (C.) ఇజ్రాయెల్ (D.) ఫ్రాన్స్

**(34.)** పర్యావరణ అనుకూల ఇంధనాలపై వచ్చే మూడేళ్లలో ఎంత మొత్తం పెట్టుబడులు పెట్టాలని భారత పారిశ్రామిక దిగ్గజం రిలయన్స్ ఇండస్ట్రీస్ నిర్ణయించింది?

(A.) రూ. 25,000 కోట్లు (B.) రూ. 50,000 కోట్లు

(C.) రూ. 75,000 కోట్లు (D.) రూ. లక్ష కోట్లు

**(35.)** 'హంగర్ హ్యాజ్ నో రిలీజియన్' అనే కార్యక్రమానికి ప్రతిష్టాత్మక యునైటెడ్ కింగ్డమ్స్ కామన్వెల్త్ పాయింట్స్ ఆఫ్ లైట్ అవార్డు లభించిన సామాజిక కార్యకర్త సయ్యద్ ఉస్మాన్ అజార్ మక్సుసి ఏ రాష్ట్రానికి చెందినవాడు?

(A.) హైదరాబాద్ - తెలంగాణ (B.) లక్నవూ- ఉత్తర ప్రదేశ్

(C.) పానిపట్- పంజాబ్ (D.) ముంబై- మహారాష్ట్ర

**(36.)** సముద్ర వనరుల సుస్థిర వినియోగానికి వీలుగా రానున్న అయిదు సంవత్సరాలల్లో ఎన్ని కోట్ల రూపాయలను వెచ్చించేందుకు కేంద్ర భూశాస్త్ర మంత్రిత్వశాఖ చేసిన ప్రతిపాదన అయిన డీప్ ఓషన్ మిషనుకు కేంద్ర ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ ఆమోదం తెలిపింది ?

(A.) రూ|| 4,077 కోట్లు (B.) రూ|| 4,078 కోట్లు

(C.) రూ|| 4,088 కోట్లు (D.) రూ|| 4,708 కోట్లు


Cell : 8977525552, 9985525552
ఏలూరు రోడ్డు, విజయవాడ - 2
SI / CONSTABLE / RRB / SSC/ POSTAL / APPSC

**(37.)** కోవిడ్-19 వ్యాక్సిన్‌ల కొనుగోలు కోసం భారత్ కు ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంక్ ఎంత మొత్తంలో రుణం ఇచ్చింది?

(A.) USD 4.0 బిలియన్ (B.) USD 3.0 బిలియన్

(C.) USD 2.0 బిలియన్ (D.) USD 1.5 బిలియన్

**(38.)** నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్, ఎన్టీపీసీ భారతదేశ ఏకైక అతిపెద్ద సోలార్ పార్కును ఎక్కడ ఏర్పాటు చేయబోతున్నాయి?

(A.) ద్వారక (B.) రాన్ ఆఫ్ కచ్ (C.) జైసల్మేర్ (D.) సుందర్‌బన్స్

**(39.)** ఉత్తర్ ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కల్యాణ్ సింగ్ మరణించారు. ఆయన ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్నిసార్లు పనిచేశారు?

(A.) రెండుసార్లు (B.) మూడుసార్లు (C.) నాలుగుసార్లు (D.) అయిదుసార్లు

**(40.)** పంట నష్టాలను భర్తీ చేయడానికి ముఖ్యమంత్రి బాగ్వనిబీమా యోజన పథకం అమలును ఆమోదించిన రాష్ట్ర ప్రభుత్వం?

(A.) బిహార్ (B.) పంజాబ్ (C.) ఉత్తర ప్రదేశ్ (D.) హరియాణ

**(41.)** ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్‌లు (ఇన్విట్‌లు), రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్‌లు (REITలు) జారీ చేసిన డెట్ సెక్యూరిటీలలో పెట్టుబడి పెట్టడానికి ఎవరిని అనుమతించారు?

(A.) అధిక నికర విలువ కలిగిన వ్యక్తులు (B.) విదేశీ సంస్థాగత పెట్టుబడులు

(C.) విదేశీ కంపెనీ పెట్టుబడులు (D.) విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడులు

**(42.)** కింది అంశాల్లో సరైనవి ఏవి?

ఎ) ప్రపంచ ఓజోన్ దినోత్సవాన్ని ఏటా సెప్టెంబరు 16న నిర్వహిస్తారు.

బి) వృక్ష, జీవజాతుల మనుగడకు జోన్ పొర అత్యంత ముఖ్యమైంది. ఇది దెబ్బ తినడానికి ప్రధాన కారణం క్లోరో ఫ్లోరో కార్బన్లు (సీఎఫ్ సీ), బ్రోమో ఫ్లోరో కార్బన్లు (బీఎఫ్ సీ). వీటిని కట్టడి చేయ డానికి ప్రపంచ దేశాలు 1987 సెప్టెంబరు 15న మాంట్రియల్ ప్రోటోకాలను ఆమోదించాయి.

సి) సెప్టెంబరు 16న అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవంగా జరపాలని ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశం 1994లో ప్రకటించింది. దీన్నే ప్రపంచ ఓజోన్ దినోత్సవంగా పేర్కొంటారు.

డి) ఓజోన్ పొర భూతలం నుంచి దాదాపు 50 కి.మీ. ఎత్తు వరకు ఉండే స్ట్రాటో ఆవరణంలో భాగంగా ఉంటుంది.

(A.) ఎ, సి (B.) ఎ, బి (C.) ఎ, బి, సి (D.) పైవన్నీ

**(43.)** జున్ 19న వెలువడిన ఎన్నికల ఫలితాలలో ఇరాన్ నూతన అధ్యక్షుడిగా ఎవరు ఎన్నికయ్యారు?

(A.) హసన్ రౌహనీ (B.) సయ్యద్ ఇబ్రహీం రైసీ

(C.) మహ్మద్ అహ్మదినెజాద్ (D.) మొహమ్మద్ కాటామీ

**(44.)** తన వ్యాపార భాగస్వాముల కోసం మర్చంట్ షేర్‌హోల్డింగ్ ప్రోగ్రామ్ (MSP)ని ప్రారంభించినట్లు ప్రకటించిన కంపెనీ?

(A.) ఫ్రీఛార్జ్ (B.) పేటీఎం (C.) మొబిక్విక్ (D.) భారత్‌పే

**(45.)** ఇథియోపియా పార్లమెంటు ఎన్నికల్లో ఎవరు గెలిచారు?

(A.) జినాష్ తయాచెవ్ (B.) లెమ్మా మెగెర్సా

(C.) జవార్ మహ్మద్ (D.) అబి అహ్మద్

**(46.)** నివేదిక ప్రకారం 2020-21లో భారతదేశం ఎన్నడూ లేని విధంగా అత్యధిక వార్షిక ఎఫ్‌డిఐ ప్రవాహాన్ని నమోదు చేసింది?

(A.) 82 బిలియన్లు (B.) 74 బిలియన్లు (C.) 85 బిలియన్లు (D.) 90 బిలియన్లు

**(47.)** అత్యుత్తమ కస్టమర్ సేవలను స్థిరంగా అందించినందుకు 2020 సంవత్సరానికి విమానాశ్రయ కౌన్సిల్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ జనరల్ రోల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఏ విమానాశ్రయం స్థానం దక్కించుకుంది?

(A.) ఛత్రపతి శివాజీ అంతర్జాతీయ విమానాశ్రయం, ముంబై

(B.) నేతాజీ సుభాస్ చంద్రబోస్ అంతర్జాతీయ విమానాశ్రయం, కోల్‌కతా

(C.) ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం, ఢిల్లీ

(D.) కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయం, బెంగళూరు

**(48.)** MSMEపర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేయడానికి SIDBI ఏ రాష్ట్రంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది?

(A.) పశ్చిం బంగా (B.) మహారాష్ట్ర (C.) తమిళనాడు (D.) ఉత్తర ప్రదేశ్

**(49.)** ప్రపంచ ఓజోన్ దినోత్సవాన్ని ఎప్పుడు నిర్వహించారు?

(A.) సెప్టెంబర్ 16 (B.) సెప్టెంబర్ 18 (C.) సెప్టెంబర్ 17 (D.) సెప్టెంబర్ 19

**(50.)** చెల్లింపు హెచ్చరికల కోసం సౌండ్ బాక్స్‌ను ప్రారంభించిన చిన్న ఫైనాన్స్ బ్యాంక్?

(A.) ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ (B.) A U స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్

(C.) ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్. (D.) క్యాపిటల్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్

**(51.)** 30 ఏళ్లు పైబడిన వ్యక్తులను నాన్-కమ్యూనికేబుల్ వ్యాధుల నుండి పరీక్షించడానికి, రక్షించడానికి ఏ రాష్ట్ర ప్రభుత్వం 'నిరామయ్ యోజన'ని ప్రారంభించింది?

(A.) గుజరాత్ (B.) హిమాచల్ ప్రదేశ్

(C.) ఉత్తర ప్రదేశ్ (D.) ఉత్తరాఖండ్

**(52.)** ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా బొగ్గు మంత్రిత్వ శాఖ ఏ కార్యక్రమాన్ని ప్రారంభించింది?

(A.) వృక్షరోపన్ అభియాన్ (B.) జల్ జీవన్

(C.) గ్రీన్ ఎనర్జీ క్లీన్ ఎనర్జీ (D.) బడేగా భారత్

**(53.)** ప్రభుత్వ ఉద్యోగులు రాజకీయాలు, ఎన్నికలలో పాల్గొనడాన్ని ఏ రాష్ట్ర ప్రభుత్వం నిషేధించింది?

(A.) తమిళనాడు (B.) బిహార్ (C.) హరియాణ (D.) ఉత్తర ప్రదేశ్

**(54.)** నేషనల్ క్రికెట్ అకాడమీకి తదుపరి అధిపతిగా నియమితులైనది?

(A.) ఎంఎస్ ధోని (B.) అజయ్ జడేజా (C.) రాహుల్ ద్రవిడ్ (D.) వివిఎస్ లక్ష్మణ్

**(55.)** గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్ (GII) 2021లో భారతదేశ ర్యాంక్ ఎంత?

(A.) 46వ (B.) 47వ (C.) 48వ (D.) 50వ

**(56.)** 400 T20 వికెట్లు తీసిన అతి పిన్న వయస్కుడైన బౌలర్?

(A.) మహమ్మద్ నబీ (B.) రషీద్ ఖాన్ (C.) టిమ్ సౌథీ (D.) అలెక్స్ రిలే

**(57.)** ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పొడిగింపును ఏ నెల / సంవత్సరం వరకు కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది?

(A.) ఫిబ్రవరి 2022 (B.) జనవరి 2022 (C.) ఏప్రిల్ 2022 (D.) మార్చి 2022

**(58.)** సిబిర్ అనే అణుశక్తితో పనిచేసే 'ప్రపంచంలోనే అతి పెద్ద, అత్యంత శక్తివంతమైన' ఐస్ బ్రేకర్‌ను ఏ దేశం తయారు చేసింది?

(A.) ఫ్రాన్స్ (B.) రష్యా (C.) భారత్ (D.) USA

**(59.)** అడ్వాన్స్‌డ్ ట్రాన్స్‌పోర్టేషన్ టెక్నాలజీ అండ్ సిస్టమ్స్ కోసం సెంటర్‌ను ఏర్పాటు చేయడానికి ఆస్ట్రేలియాలోని న్యూ సౌత్ వేల్స్ విశ్వవిద్యాలయంతో ఇండియన్ అకాడమీ ఆఫ్ హైవే ఇంజనీర్స్ ఎక్కడ ఒప్పందం కుదుర్చుకుంది?

(A.) రాంచీ (B.) బికనేర్ (C.) నోయిడా (D.) పట్నా

**(60.)** నేచర్ ఇండెక్స్ 2021 మెటీరియల్స్ సైన్స్ టేబుల్స్‌లో టాప్ 50 రైజింగ్ ఇనిస్టిట్యూషన్‌లలో ఏ సంస్థ 23వ స్థానంలో ఉంది?

(A.) హోమి బాబా నేషనల్ ఇనిస్టిట్యూట్

(B.) గణిత శాస్త్రాల సంస్థ

(C.) జవహర్‌లాల్ నెహ్రూ సెంటర్ ఫర్ అడ్వాన్స్‌డ్ సైంటిఫిక్ రీసెర్చ్

(D.) ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్

**(61.)** ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ బాలల అత్యవసర నిధి (UNICEF) దినోత్సవాన్ని ఎప్పుడు జరుపుకుంటారు?

(A.) డిసెంబర్ 15 (B.) డిసెంబర్ 10 (C.) జనవరి 12 (D.) డిసెంబర్ 11

**(62.)** ఒడిశాలోని చాందీపూర్ ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ (ITR) నుండి విజయవంతంగా పరీక్షించిన ఆకాశ్ క్షిపణి కొత్త వెర్షన్ ఏది

(A.) ఆకాశ్ అస్త్ర (B.) ఆకాశ్ ప్రహార్ (C.) ఆకాశ్ ప్రైమ్ (D.) ఆకాశ్ మిత్ర

**(63.)** కనెక్టివిటీ లేకుండా చెల్లింపుల కోసం నిల్వ చేసిన విలువ డెబిట్ కార్డును అభివృద్ధి చేయడానికి ఇన్నోవిటీ(Innoviti)తో ఏ చెల్లింపుల కార్డ్ ప్రొవైడర్ భాగస్వామ్యం కలిగి ఉంది?

(A.) వీసా (B.) మాస్టర్ కార్డ్ (C.) SBI కార్డ్ (D.) రూపే కార్డు

**(64.)** జాతీయ భద్రతా దళం హర్యానాలో నిర్వహించిన “అగ్నిపరీక్ష-77 లో ఏ రాష్ట్రంనకు చెందిన "ఆర్గనైజేషన్ ఫర్ కౌంటర్ టెర్రరిస్ట్ - ఆపరేషన్స్" (ఆక్టోఫస్) విభాగం మొదటి స్థానం దక్కించుకుంది ?

(A.) ఒడిశా (B.) మహారాష్ట్ర (C.) ఆంధ్రప్రదేశ్ (D.) జార్ఖండ్

**(65.)** కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (CII) నుండి ఎక్సలెన్స్ ఇన్ ఎనర్జీ మేనేజ్‌మెంట్‌లో 22వ జాతీయ అవార్డును గెలుచుకున్న రైల్వే వర్క్‌షాప్?

(A.) పెరంబూర్ క్యారేజ్ వర్క్‌షాప్, పెరంబూర్ (B.) న్యూ బొంగాగావ్ వర్క్‌షాప్

(C.) రైల్ స్ప్రింగ్ కార్ఖానా వర్క్‌షాప్, గ్వాలియర్ (D.) గోల్డెన్ రాక్ వర్క్‌షాప్, తిరుచ్చి

**(66.)** ప్రస్తుత విద్యా సంవత్సరం(2021-22) నుంచి నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేసిన దేశంలోని తొలి రాష్ట్రం ఏది?

(A.) కర్ణాటక (B.) కేరళ (C.) ఒడిశా (D.) మధ్యప్రదేశ్

**(67.)** దేశంలోని పారాలింపిక్ బృందం కోసం 'కర్ దే కమల్ తు' అనే థీమ్ సాంగ్‌ను రచించి, పాడిన వ్యక్తి?

(A.) సంజీవ్ సింగ్ (B.) రాజీవ్ మెహ్రా (C.) సౌరభ్ మెహతా (D.) సాహిల్ కౌశిక్

**(68.)** ఏటా డిసెంబర్ 9న జరుపుకునే ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవం- 2020 థీమ్?

(A.) మీ హక్కు, మీ పాత్ర: అవినీతికి నో చెప్పండి

(B.) కలిసి మనం చేయగలం

(C.) కలిసి బాధ్యత

(D.) అవినీతి - ఒక సామాజిక చెడు

**(69.)** జాతీయ మహిళా ఆన్‌లైన్ చెస్ టైటిల్‌ను ఎవరు గెలుచుకున్నారు?

(A.) సమైరా సచ్‌దేవా (B.) ఖుషి మిట్టల్

(C.) వంటిక అగర్వాల్ (D.) కరిష్మా ఖానా

**(70.)** కింది వాటిలో ఏ సంస్థ... ఫారిన్, కామన్వెల్త్& డెవలప్‌మెంట్ ఆఫిస్,యూకే (FCDO UK) భాగస్వామ్యంతో 'స్వావలంబన్ ఛాలెంజ్ ఫండ్' (SCF)ని ప్రారంభించింది?

(A.) నాబార్డ్(NABARD) (B.) సిడ్బీ(SIDBI)

(C.) సెబీ(SEBI) (D.) ఎన్‌హెచ్‌బీ(NHB)

# కరెంట్ అఫైర్స్ టెస్టు -05

**(71.)** ఆత్మనిర్భర్ భారత్ లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన "ప్రొడక్షన్ లింక్లో ఇన్సెంటివ్ స్కీమ్" కింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భారీ ఎలక్ట్రానిక్ ' ఉత్పత్తుల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి ఏ దేశం ముందు - కొచ్చింది, ఆ సంస్థ పేరు ఏమిటి?

(A.) సింగపూర్, పానాసోనిక్ (B.) దక్షిణ కొరియా, సామ్ సంగ్
(C.) మలేషియా, వోల్ట్స్ (D.) జపాన్, డైకిన్

**(72.)** 2021 సంవత్సరం అంతర్జాతీయ రెడ్ పాండా దినోత్సవాన్ని ఎప్పుడు నిర్వహించారు?

(A.) సెప్టెంబర్ 18 (B.) సెప్టెంబర్ 19 (C.) సెప్టెంబర్ 20 (D.) సెప్టెంబర్ 21

**(73.)** మెటావడిర్స్ రాయబార కార్యాలయాన్ని స్థాపించిన మొదటి దేశం?

(A.) జింబాబ్వే (B.) బార్బడోస్ (C.) ఫిలిప్పీన్స్ (D.) పైవేవీ కాదు

**(74.)** ఆర్బీఐ నిబంధనలను పాటించడంలో వ్యాపారాలు సహాయపడటానికి టోకెన్ హబ్ను ప్రారంభించిన కంపెనీ?

(A.) పేయు (B.) పేటీఎం (C.) Payzapp (D.) మొబిక్విక్

**(75.)** నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ (NPPA) కొత్త ఛైర్మన్ గా ఎవరు నియమితులయ్యారు?

(A.) కమలేష్ కుమార్ పంత్ (B.) సందీప్ పండిట్
(C.) పవన్ ధయ్య (D.) రమేష్ భాను

**(76.)** ఎక్సిమ్(EXIM Bank) బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్గా ఎవరు నియమితులయ్యారు?

(A.) డి సుబ్బారావు (B.) మనోజ్ రంజన్
(C.) దిలీప్ శర్మ (D.) హర్ష భూపేంద్ర బంగారి

**(77.)** ప్రపంచంలో తొలి బిట్కాయిన్ నగరాన్ని ఏ దేశం నిర్మించాలని యోచిస్తోంది?

(A.) దక్షిణ కొరియా (B.) చైనా (C.) ఇండోనేషియా (D.) ఎల్ సాల్వడార్

**(78.)** కోవిడ్ -19 సంక్షోభానికి భారతదేశం ప్రతిస్పందనను బలోపేతం చేయడానికి నేషనల్ హెల్త్ అథారిటీ ఏ సంస్థతో భాగస్వామ్యం కలిగి ఉంది?

(A.) ఐఐఎమ్ లక్నో (B.) ఐఐటీ ఢిల్లీ
(C.) ఐఐటీ రోపర్ (D.) ఐఐఎం అహ్మదాబాద్

**(79.)** నార్వే చెస్ ఓపెన్ 2021 విజేత?

(A.) వాలెంటిన్ డ్రాగ్నెవ్ (B.) డిమిత్రిజ్ కొల్లర్స్
(C.) జి ఇనియన్ (D.) డి గుకేష్

**(80.)** భారతదేశంలో పెట్టుబడులు. మౌలిక సదుపాయాల కల్పన కోసం $100 బిలియన్లను హామీ ఇచ్చిన దేశం?

(A.) రష్యా (B.) యూకే (C.) USA (D.) యూఏఈ

**(81.)** యాక్సిస్ బ్యాంక్‌లో ప్రమోటర్ కేటగిరీ వాటాదారు నుండి పబ్లిక్ కేటగిరీకి వర్గీకరించిన కంపెనీ?

(A.) ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ
(B.) న్యూ ఇండియా అస్యూరెన్స్ కో. లిమిటెడ్
(C.) యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కో. లిమిటెడ్
(D.) లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

**(82.)** అణ్వాయుధాల పూర్తి నిర్మూలన కోసం అంతర్జాతీయ దినోత్సవం ఎప్పుడు నిర్వహించారు?

(A.) సెప్టెంబర్ 27 (B.) సెప్టెంబర్ 28 (C.) సెప్టెంబర్ 26 (D.) సెప్టెంబర్ 30

**(83.)** మహిళల మహిళా మిత్ర ప్లస్ కోసం ఫీచర్-రిచ్ సేవింగ్స్ బ్యాంక్ ఉత్పత్తిని ప్రారంభించిన బ్యాంక్?

(A.) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (B.) ఫెడరల్ బ్యాంక్
(C.) IDBI బ్యాంక్ (D.) ఐసీఐసీఐ బ్యాంక్

**(84.)** USAతో ద్వైపాక్షిక సముద్ర వ్యాయామం CARATలో ఏ దేశం చేరింది?

(A.) బంగ్లాదేశ్ (B.) మయన్మార్ (C.) మాల్దీవులు (D.) భారత్

**(85.)** ఏటా సెప్టెంబర్ నాల్గవ ఆదివారం నాడు నిర్వహించే ప్రపంచ నది దినోత్సవం 2021 థీమ్?

(A.) మా సమాజాలలో జలమార్గాలు (B.) జలమార్గాలపై ప్రాధాన్యత

(C.) భూమిపై జీవనరేఖలు (D.) నదులు భూమి ఫిరంగులు

**(86.)** మిస్ యూనివర్స్ 2021 టైటిల్ విజేత?

(A.) శివాని శ్రీవాస్తవ (B.) ఆండ్రియా మెజా

(C.) మానుషి చిల్లార్ (D.) హర్నాజ్ సంధూ

**(87.)** కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ నుండి ఏ రాష్ట్రంలోని 3 మునిసిపల్ కార్పొరేషన్‌లు నీరు, ధృవీకరణ పత్రాన్ని పొందాయి?

(A.) ఆంధ్రప్రదేశ్ (B.) తమిళనాడు (C.) అసోం (D.) ఉత్తర ప్రదేశ్

**(88.)** వీసా భాగస్వామ్యంతో ఏ ప్రైవేట్ రంగ బ్యాంకు క్రెడిట్ కార్డును ప్రారంభించింది?

(A.) ఆర్‌బీఎల్ (B.) యాక్సిస్ బ్యాంక్

(C.) ఫెడరల్ బ్యాంక్ (D.) ఐసీఐసీఐ బ్యాంక్

**(89.)** 2021, ఆగస్టు 10న జరుపుకొన్న ప్రపంచ జీవ ఇంధన దినోత్సవం యొక్క థీమ్ ఏమిటి?

(A.) బయోఫ్యూయెల్స్: ది ఫ్యూచర్ ఆఫ్ ఎనర్జీ

(B.) బయోఫ్యూయెల్స్ టువర్డ్స్ ఆత్మనిర్భర్ భారత్

(C.) బయోఫ్యూయెల్స్ ఫర్ సస్టైయినబిలిటి అండ్ రూరల్ ఇన్‌కమ్

(D.) ద ప్రయోషన్ ఆఫ్ బయోఫ్యూయల్స్ ఫర్ ఏ బెటర్ ఎన్విరాన్‌మెంట్

**(90.)** ఏ శిక్షణా విమానం తన తొలి ప్రయాణాన్ని విజయవంతంగా పూర్తి చేసింది?

(A.) సిర్రస్ SR20(Cirrus SR20) (B.) ది సెస్నా స్కైహాక్

(C.) హన్సా న్యూ జనరేషన్ (D.) గెలాక్సీ గార్డియన్

**(91.)** ఏ బ్యాంకులో 9.99% వాటాను తీసుకునేందుకు ఎల్ఐసికి RBI అనుమతి ఇచ్చింది?

(A.) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (B.) ఇండస్ఇండ్ బ్యాంక్
(C.) పంజాబ్ నేషనల్ బ్యాంక్ (D.) ఐడీబీఐ బ్యాంక్

**(92.)** AUKUSన్యూక్లియర్ సబ్ అలయన్స్లో USA,UK ఏ దేశంతో కీలక ఒప్పందం కుదుర్చుకున్నాయి?

(A.) ఆస్ట్రేలియా (B.) ఆస్ట్రియా (C.) దక్షిణాఫ్రికా (D.) భారతదేశం

**(93.)** గంగా నదిని శుద్ధి చేసే విషయంలో మరింత సామర్థ్యాన్ని చేకూర్చుకునేందుకు నేషనల్ మిషన్ ఫర్ క్లీన్ గంగా... ఏ సంస్థతో అవగాహనా ఒప్పందాన్ని చేసుకుంది?

(A.) సంకల్‌చంద్ పటేల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రీసెర్చ్
(B.) స్వర్ణిం గుజరాత్ స్పోర్ట్స్ యూనివర్సిటీ
(C.) బనారస్ విశ్వవిద్యాలయం
(D.) సౌత్ ఆసియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్

**(94.)** పురుషుల సింగిల్ వియన్నా ఓపెన్ 2021 విజేత?

(A.) సెబాస్టియన్ వెటెల్ (B.) అలెగ్జాండర్ జ్వెరెవ్
(C.) ఫ్రాన్సిస్ టిఫో (D.) అలెక్స్ రిలే

**(95.)** వెదురు పారిశ్రామిక పార్కు(Bamboo Industrial Park) ఏర్పాటు కోసం ఏ రాష్ట్రంలో పునాది రాయి వేశారు?

(A.) తమిళనాడు (B.) అసోం (C.) ఆంధ్రప్రదేశ్ (D.) ఒడిశా

**(96.)** డిజిటల్ ఇండియా ల్యాండ్ రికార్డ్ మాడర్నైజేషన్ ప్రోగ్రామ్ (DILRMP)పై ఏ జాతీయ వర్క్‌షాప్ ను కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ ప్రారంభించారు?

(A.) భూమి సంవాద్ (B.) భూమి జల్ (C.) భూమిగత్ (D.) భూమిమత్స్య

**(97.)** అథ్లెట్ల శిక్షణ కోసం ఖేలో ఇండియా స్కీమ్ కింద ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఎన్ని అకాడమీలకు గుర్తింపు ఇచ్చింది?

(A.) 236 (B.) 243 (C.) 287 (D.) 207

**(98.)** హైడ్రోజన్ ఎనర్జీ - విధానాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, సవాళ్లపై తొలి అంతర్జాతీయ సమావేశం ఏ నగరంలో జరిగింది?

(A.) హైదరాబాద్ (B.) న్యూఢిల్లీ (C.) చెన్నై (D.) బెంగళూరు

**(99.)** ఖాతాదారుల ఇ-కామర్స్ అమ్మకాలను పెంచడానికి ఏ ఐటి కంపెనీ ఈక్వినాక్స్ ప్లాట్‌ఫామ్‌ను ప్రారంభించింది?

(A.) టిసీఎస్ (B.) ఇన్ఫోసిస్ (C.) విప్రో (D.) మైక్రోసాఫ్ట్

**(100.)** 'ది ఇండియా స్టోరీ' పుస్తక రచయిత?

(A.) శక్తికాంత దాస్ (B.) ఉర్జిత్ పటేల్ (C.) సి.రంగరాజన్ (D.) బిమల్ జలాన్

## ANSWER

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| **(1.)** | A | **(2.)** | A | **(3.)** | A | **(4.)** | C | **(5.)** | D |
| **(6.)** | C | **(7.)** | B | **(8.)** | C | **(9.)** | B | **(10.)** | A |
| **(11.)** | D | **(12.)** | D | **(13.)** | C | **(14.)** | D | **(15.)** | D |
| **(16.)** | B | **(17.)** | D | **(18.)** | D | **(19.)** | D | **(20.)** | A |
| **(21.)** | A | **(22.)** | A | **(23.)** | B | **(24.)** | D | **(25.)** | D |
| **(26.)** | A | **(27.)** | C | **(28.)** | C | **(29.)** | B | **(30.)** | C |
| **(31.)** | D | **(32.)** | B | **(33.)** | C | **(34.)** | C | **(35.)** | A |
| **(36.)** | A | **(37.)** | D | **(38.)** | B | **(39.)** | A | **(40.)** | D |
| **(41.)** | D | **(42.)** | D | **(43.)** | B | **(44.)** | D | **(45.)** | D |
| **(46.)** | A | **(47.)** | D | **(48.)** | A | **(49.)** | A | **(50.)** | B |
| **(51.)** | A | **(52.)** | A | **(53.)** | C | **(54.)** | D | **(55.)** | A |
| **(56.)** | B | **(57.)** | D | **(58.)** | B | **(59.)** | C | **(60.)** | C |
| **(61.)** | D | **(62.)** | C | **(63.)** | A | **(64.)** | C | **(65.)** | D |
| **(66.)** | A | **(67.)** | A | **(68.)** | A | **(69.)** | C | **(70.)** | B |
| **(71.)** | D | **(72.)** | A | **(73.)** | B | **(74.)** | A | **(75.)** | A |
| **(76.)** | D | **(77.)** | D | **(78.)** | B | **(79.)** | D | **(80.)** | D |
| **(81.)** | A | **(82.)** | C | **(83.)** | B | **(84.)** | A | **(85.)** | A |
| **(86.)** | D | **(87.)** | A | **(88.)** | C | **(89.)** | D | **(90.)** | C |
| **(91.)** | A | **(92.)** | A | **(93.)** | D | **(94.)** | B | **(95.)** | B |
| **(96.)** | A | **(97.)** | A | **(98.)** | B | **(99.)** | B | **(100.)** | D |